**విలేకరులు కావలెను**
తెలంగాణ రాష్ట్రంలో
మండల రిపోర్టర్లు, జిల్లా బ్యూరోలు,
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గా
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
8185853985

# నేటి ప్రజావాణి
ప్రతి క్షణం ప్రజాహితం
తెలుగు దినపత్రిక

నీకోసం జీవిస్తే
నీలోనే జీవిస్తావు
అదే జనం కోసం జీవిస్తే
జన హృదయాల్లో
నిలిచిపోతావ్
డాక్టర్ బిఆర్ అంబేద్కర్

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 258 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | శుక్రవారం,సెప్టెంబర్19,2025 | వెల : 4/-



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో మండల రిపోర్టర్లు, జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి
8185853985



# నేటి ప్రజావాణి

ప్రతి క్షణం ప్రజాహితం

తెలుగు దినపత్రిక




నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు
అదే జనం కోసం జీవిస్తే జన హృదయాల్లో నిలిచిపోతావ్
డాక్టర్ బిఆర్ అంబేద్కర్


హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 258 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | శుక్రవారం,సెప్టెంబర్19,2025 | వెల : 4/-




## ఓట్ల దొంగలకు
# సీఈసీ రక్షణ

- బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు
- ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత
- కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం
- ఇది ఆరంభం మాత్రమే, త్వరలో 'హైడ్రోజన్ బాంబ్' పేలుస్తానని వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18,**
దేశంలో వ్యవస్థీకృతంగా 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని, ఈ కుట్రకు పాల్పడుతున్న వారిని సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాసేపటి క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఎలా తొలగిస్తున్నారో ఆధారాలతో వివరించారు.కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనను ఆయన ఉదాహరణగా చూపించారు. అక్కడ ఏకంగా 6,018 ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని రాహుల్ ఆరోపించారు.

## శాంతి స్థాపన ప్రయత్నాలకు
# భారత్ మద్దతు...

- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి
- నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**సెప్టెంబర్18,**
కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు.ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.



## అభివృద్ధి చేస్తుంటే
# అడ్డుకుంటున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ
- యూరియా సరఫరా బాధ్యత కేంద్రానిదేనని స్పష్టీకరణ
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది గత ప్రభుత్వమేనని విమర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్18**
తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై బురద చల్లుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యల విషయంలో కేంద్రం బాధ్యతను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని ఆమె హితవు పలికారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.యూరియా సరఫరా అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు. అయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ వాస్తవాలను వక్రీకరించి, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపుతోందని ఆమె ఆరోపించారు.

## వైష్ణో దేవి యాత్ర
# పునఃప్రారంభం

- గురువారం ఉదయం నుంచి భక్తులకు అధికారుల అనుమతి
- హెలికాప్టర్ సేవలు కూడా తిరిగి మొదలు
- తొలిరోజే 3,500 మందికి పైగా భక్తుల దర్శనం
- నవరాత్రుల నేపథ్యంలో భారీగా తరలివస్తారని అంచనా



**సెప్టెంబర్18,**
వరుస అంతరాయాల అనంతరం శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర ఈ రోజు తిరిగి ప్రారంభమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా బుధవారం నిలిపివేసిన యాత్రను, వాతావరణం మెరుగుపడటంతో అధికారులు పునరుద్ధరించారు. దీంతో భక్తులు, స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.గురువారం ఉదయం 6 గంటల నుంచే యాత్రకు భక్తులను అనుమతించారు. బేస్ క్యాంప్ నుంచి ఆలయం వరకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర మండలి (%ూవీఎణూదీ%) అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలను కూడా తిరిగి ప్రారంభించారు.తొలిరోజే 3,500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఉదయం నుంచి భక్తుల రాక నిరంతరాయంగా కొనసాగుతోందని వారు వెల్లడించారు.గతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ యాత్రకు పలుమార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. ఆగస్టు 26న యాత్రను నిలిపివేసిన రోజే, మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించిన విషాద ఘటన చోటుచేసుకుంది.

## బతుకమ్మ, దసరాకు
# టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

- బతుకమ్మ, దసరా పండగల కోసం 7754 ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు స్పెషల్ సర్వీసులు
- 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
- రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, క్యాంపులు



**హైదరాబాద్,సెప్టెంబర్18**
బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,754 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసులు సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండగ ఉండటంతో సెప్టెంబర్ 27 నుంచే ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులను సిద్ధం చేసింది.

## పేదలకు ఇళ్లు కట్టడంలో
# బీఆర్ఎస్ విఫలం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్

- ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..
- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లకే పరిమితమయ్యారని విమర్శ



**హైదరాబాద్,సెప్టెంబర్18,**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## విశాఖపట్నం - హైదరాబాద్ విమానానికి తప్పిన
# పెను ప్రమాదం

విశాఖపట్నం–హైదరాబాద్ విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. ఈ రోజు మధ్యాహ్నం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. విమానం కొంత దూరం ప్రయాణించిన తర్వాత, రెక్కలో పక్షి ఇరుక్కోవడంతో ఇంజిన్ ఫ్యాన్ రోటార్ బ్లేడ్లు దెబ్బతిన్నాయి. అప్రమత్తమైన పైలట్ చాకచక్యంగా విమానాన్ని వెనక్కి తీసుకువచ్చి సురక్షితంగా ల్యాండ్ చేశాడు.



## పాకిస్థాన్‌తో సౌదీ
# సంచలన ఒప్పందం

పశ్చిమాసియా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్లామిక్ దేశాలైన పాకిస్థాన్, సౌదీ అరేబియా ఒక కీలకమైన వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. బుధవారం సౌదీ రాజధాని రియాద్‌లో ఈ ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ప్రకారం, ఈ రెండు దేశాల్లో ఏ ఒక్కరిపైనా బయటి శక్తులు దాడి చేసినా, దానిని తమ ఇద్దరిపై జరిగిన దాడిగా పరిగణిస్తారు.



# చెవులో పువ్వులు పెడుతున్నారా పాలకులార"

సత్తుపల్లి,ఆర్ సి, సెప్టెంబర్18(నేటి ప్రజావాణి) న్యూస్:సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాలల, హాస్టల్స్ కార్మికుల ఉద్యోగుల సమ్మె గురువారంతో 8 వ రోజుకు చేరింది.అయినప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారం చేయకుండా మాయమాటలు చెబుతుందని నిరసిస్తూ ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో తమ సమ్మె శిబిరం వద్ద కార్మికులు చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఆందోళనకు సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో: సీతారత్నం,వెంకటేశ్వరరావు,లక్ష్మి,జమలమ్మ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ,ప్రత్యేక అధికారి"

వేంసూరు,సెప్టెంబర్18(నేటి ప్రజావాణి) న్యూస్: గురువారం రాత్రి వేంసూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని ఏ ఎస్ డబ్ల్యూ ఓ మెట్టు వీరయ్య,ప్రత్యేక అధికారి చల్లంచర్ల వెంకటేశ్వరరావు,వసతి గృహ అధికారి లు పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.మెనూ అమలు జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సంతృప్తి వ్యక్తం చేశారు.వసతి గృహ అధికారి డాక్టర్ తిమ్మిడి నాగరాజు ను అభినందించారు.



# పీర్జాదిగూడ కమిషనర్ కి స్థానిక సమస్యలపై వినతి పత్రం మాజీ మంత్రి మల్లా రెడ్డి

**- దసరాలోపు ప్రజలకు మంచినీళ్ళు అందించండి స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**- గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయండి-జక్క వెంకట్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా పిర్జాదిగూడ సెప్టెంబర్ 18, నేటి ప్రజావాణిపీర్జాదిగూడ నగర ప్రజలకు దసరాలోపు మంచినీళ్ళు అందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు,కు మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లా రెడ్డి, మాజీమేయర్ జక్క వెంకట్ రెడ్డి, కోరారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరంలోని పలు కాలనీలలో ప్రజలు ఏదురుకుంటున్న సమస్యలపై మాజీ కార్పొరేటర్లు, ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి కలిసి వినతిపత్రం అందజేసారు. చామకూర మల్లారెడ్డి, మాట్లాడుతూ. దసరా పండుగ లోగ ప్రజలకు మంచినీళ్లు అందించాలని అవసరమైన చోట నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని,సిసి రోడ్డు, డ్రైనేజి వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన పనులు



ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.కమీషనర్ సానుకూలంగా స్పందంచారని అన్ని పనులకు టెండర్ వేశారని, మన సమస్యలు అన్ని ముందే అంచనా వేశారని దసరా లోపు అన్ని పనులు పూర్తిచేస్తారని తనదైన శైలిలో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతురి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్,జిలాని పాషా, కోనేటి వెంకట్, యాసారం.శ్రీనివాస్, అమర్ పటేల్, బత్తుల కిరణ్, వివిధ కాలనీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 13163 సంఘాల మహిళలకు ఇవ్వనున్న ఇందిరమ్మ బతుకమ్మ చీరలు

నెక్కొండ నేటి ప్రజావాణి రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రేవంత్ రెడ్డి సర్కార్ తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తున్న ఇందిరమ్మ చీరలు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో 39 గ్రామ పంచాయతీలోని 43 వివో సంఘాలలోని ఒక వెయ్యి 363 మంది మహిళలకు ఇందిరమ్మ బతుకమ్మ చీరలు ఇవ్వనున్నారు. వీరు కాకుండా మహిళా సంఘాల నిబంధనల మేరకు వయసు మీద పడిన 65 సంవత్సరాల పై ఉన్న మహిళలు కూడా ఇందిరమ్మ బతుకమ్మ చీరలకు అర్హులు. ఇందులో 2091 హరిజన మహిళలు కాగా, 3590 గిరిజన మహిళలు, 95 మైనార్టీ మహిళలు, 6736, బీసీ మహిళలు, 649 ఓసి మహిళలకు, అలాగే 2 ఇతర కులాలకు చెందిన మహిళలకు, ఇందిరమ్మ బతుకమ్మ చీరలు ప్రభుత్వం ఈ పది రోజులలో ఇవ్వనుంది. 1363 మహిళా సంఘాలు



గుర్తించిన మహిళలే. వీరు కాకుండా 65 సంవత్సరాల పైబడిన మహిళలు కూడా ఇంకా కొందరు ఉన్నారు. మొత్తం 15000 వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు..

# దశాబ్ద కాలం నుంచి నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని నీలికుర్తి గోపాల మిత్ర భవనం..

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ..**

మరిపెడ, సెప్టెంబర్ 18(నేటి ప్రజావాణి) మరిపెడ మండలంలోని నీలికుర్తి గ్రామంలో గోపాలమిత్ర భవనం పూర్తయి దశాబ్ద కాలం అవుతున్న ప్రారంభానికి నోచుకోలేదని, వెంటనే గోపాలమిత్ర భవనాన్ని ప్రారంభించాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ కి పలు అంశాలతో కూడిన వినపత్రాన్ని ఇవ్వడం జరిగింది,మరిపెడ మండలంలోని నీలుకుర్తి పరిధిలోని నీలుకుర్తి, ఆనేపురం, బావోజీ గూడెం ఉమ్మడి గ్రామాల పరిధిలో ఉన్న గోపాల మిత్ర భవనం నీలికుర్తి గ్రామంలో దశాబ్ద కాలం క్రితం మంజూరై భవనం పూర్తయిన నేటి వరకు గోపాల మిత్ర, భవనం ప్రారంభం కాకుండా శిథిల వ్యవస్థలోకి వెళ్ళింది కాబట్టి ఈ పరిధిలో ఉన్న గ్రామాలను, రైతాంగాన్ని, పశు సంపదని దృష్టిలో పెట్టుకొని తక్షణమే పశువు



సంపదని కాపాడాలని గోపాల మిత్ర భవనాన్ని ప్రారంభించాలని, తమరూ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,నాయకులు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవం చేసిన వజ్రేష్ యాదవ్






**- గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ గారి సొంత నిధులతో జ్యోతి నగర్ కమాన్**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సెప్టెంబర్ 18, నేటి ప్రజావాణి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ గారి సొంత నిధులతో జ్యోతి నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఆర్టిఎ మెంబెర్ జైపాల్ రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్,కుంభం కిరణ్ రెడ్డి, భూక్యా సుమన్ నాయక్, బింగి జంగయ్య యాదవ్, సీసా వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కల రాములు, జెనిగె వెంకటేష్ యాదవ్, అందాల జంగయ్య గౌడ్, నర్సింగ్ రావు, జంగయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, యాదగిరి, జెనిగె హరి యాదవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ రేంజ్ పరిధిలోని అడవి ప్రాంతంలో అధ్యయనం తెలుసుకోవడానికి వచ్చిన ములుగు ఫారెస్ట్ కళాశాల విద్యార్థులు అడవి పై అవగాహన తెలియజేసిన ఫారెస్ట్ రేంజర్ ఎల్లయ్య






చంద్రుగొండ (నేటి ప్రజావాణి) సెప్టెంబర్ 18:చంద్రుగొండరేంజ్ మద్దుకరు బీట్ పరిధిలోని అడవి ప్రాంతాలను ఐదు రోజుల నుండి అధ్యయనం చేస్తున్న విద్యార్థులు, ములుగు ఫారెస్ట్ కళాశాల నుంచి నాలుగో సంవత్సర%శీ% చదువుతున్న విద్యార్థులు చంద్రుగొండ ఫారెస్ట్ లోనే అడవిలో మొక్కలు, చెట్లు, వన్యప్రాణులు, చెరువులు, నీటి కుంటలు, పారే జలాశయాలు, అడవి జంతువులకు పచ్చిక మైదానాలు, నేటితోగు ప్రాంతాలు అడవిలో చేపడుతున్న పలు రకాల కార్యక్రమాలపై అధ్యయనం చేశారు, వీరికి సహాయంగా చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య ,సిబ్బందితో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు నేర్పుతూ విద్యార్థులను ఫారెస్ట్ మొత్తం తిప్పి అడవి పైఅవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ములుగు విద్యార్థులతో పాటు ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో వైద్యశిబిరం"







**- చిల్లర దుకాణాలవద్ద చిరు తిళ్ళు తినకండి:చల్లంచర్ల వెంకటేశ్వరరావు(మండల విద్యాశాఖాధికారి)**

**- పాస్ట్ ఫుడ్ తో పాయిజన్ అవుతుంది:గనిపిశెట్టి శ్రీనివాస్( వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సూపర్ వైజర్)**

వేంసూరు,సెప్టెంబర్18, (నేటి ప్రజావాణి) న్యూస్: వేంసూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో గురువారం సాయంత్రం మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.జలుబు,దగ్గుతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు మందుబిళ్ళలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రత్యేక అధికారి(మండల విద్యా శాఖాధికారి) చల్లంచర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిల్లర దుకాణాలవద్ద చిరు తిళ్ళు తినవద్దని అవి తింటే జీర్ణ సమస్యలు ఏర్పడి అవి పెరిగి క్రమేపి పెద్ద ఆరోగ్య సమస్యకు దారి తీస్తుందని హాస్టల్ లో ప్రభుత్వం అందించే మెనూ ఆహారం పౌష్టికాహారమని అది మాత్రమే తినాలని విద్యార్థులకు పాఠం బోధించారు.అనంతరం వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సూపర్ వైజర్ గనిపిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నూడిల్స్,ఫ్రైడ్ రైస్ లాంటి పాస్ట్ ఫుడ్ తింటే అంతే వేగంగా ఫుడ్ పాయిజన్ అవుతుందని అట్టి పదార్థాలు తినకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో: వసతి గృహ అధికారి తిమ్మిడి నాగరాజు,ఆశా వర్కర్స్ హేమలత,హిమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు టీవీ వితరణగా ఇచ్చిన భద్రాచలం లైన్స్ క్లబ్




చంద్రుగొండ నేటి ప్రజావాణి సెప్టెంబర్ 18బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామమైన చంద్రుగొండ మండలంలో గుర్రాయి గూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు భద్రాచలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ గురువారం విద్యార్థుల సమక్షంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి ప్రవీణకు పదివేల రూపాయలు విలువగల టీవీని అందజేసినారు, అనంతరం లైన్స్ క్లబ్ చైర్మన్ కురిచేటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకి అందుకు ఈ టీవీ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు, టీవీ అందజేసిన అనంతరం విద్యార్థులతో కుశల ప్రశ్నలు వేశారు ప్రతి ఒక్క ప్రశ్నకు విద్యార్థులు చక్కనైన సమాధానం చెప్పడంతో చైర్మన్ సంతోషం వ్యక్తం చేశారు, విద్యార్థులు విద్యతోపాటు టీవీ ఆటలు పాటలు పై అవగాహన కూడా ఉంటుందని అన్నారు, ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ మమ్మల్ని సంప్రదించటంతో మేము ఈ టీవీ ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వడం జరిగిందని అన్నారు, అనంతరం, విద్యార్థులకు చాక్లెట్ స్వీట్స్ అందజేసినారు,ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సూరయ్య ,బి ప్రవీణ ఉపాధ్యాయులు మీ కృష్ణకుమారి విద్యార్థిని తల్లిదండ్రులు రమేష్ రెడ్డి ,శైలజ ,అరుణ ,మాధవి, హరీష్, మల్లేశ్వరి ,శ్రీను, తదితర గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహ ఆవరణలో మొక్కలు నాటిన ఎంఇఓ"

వేంసూరు,సెప్టెంబర్18,(నేటి ప్రజావాణి) న్యూస్: వేంసూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఆవరణలో గురువారం సాయంత్రం ప్రత్యేక అధికారి(మండల విద్యాశాఖాధికారి) చల్లంచర్ల వెంకటేశ్వరరావు తిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన అనంతరం వసతి గృహ సామానులు భద్రపరిచి గదిలో, వంట గదిలో ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ముందుగా ఆవరణలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో:సంక్షేమ వసతి గృహ అధికారి డాక్టర్ తిమ్మిడి నాగరాజు,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పంట పొలాలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు






చంద్రుగొండ (నేటి వాణి) సెప్టెంబర్ 18బీ గురువారం రోజు చంద్రుగొండ మండలంలో పలు గ్రామాలలో సాగవుతున్న వరి, పత్తి, మునగా, పంటలను కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా చంద్రుగొండ మండలంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముగ్గురు రైతులకు అందజేసిన వరి విత్తనాలకు సంబంధించిన పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే పత్తి పంట్టలను పరిశీలించి పత్తిలో ఏర్పడే రసం పీల్చుపురుగులు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అక్కడి నుంచి మునగ సాగును పరిశీలించి మునగ పంటను కత్తిరింపు చర్యలు చేపట్టినప్పుడు కత్తిరించినచోట కోక్ పేస్ట్ పూయాలన్నారు ఇలా చేయడం ద్వారా మునగలో తెగుళ్ల సోకవన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త శివ, నవీన్, కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, విస్తరణ శాఖ అధికారి శ్రీనివాస్, రైతులు రఫీ, నాగేంద్రబాబు, రాధాకృష్ణ, నవీన్, జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్లూరులో కరెంట్ బంద్”

కల్లూరు, సెప్టెంబర్ 18,(నేటి ప్రజావాణి) న్యూస్: నేడు అనగా శుక్రవారం విద్యుత్ మరమ్మత్తుల కారణంగా టౌన్-1 అనగా ఖమ్మం వెళ్లేటప్పుడు రోడ్డుకి కుడి ప్రక్కన జూనియర్ కాలేజీ నుంచి తిరువూరు రింగ్ రోడ్డు వరకు ఉదయం 10:00 గ%శీ%. నుండి మధ్యాహ్నం 02:00 గ%శీ%టల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని గురువారం ఓ ప్రకటనలో అసిస్టెంట్ ఇంజినీర్ పి.వెంకట్ తెలిపారు.కావున కల్లూరు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# శతాధిక వృద్ధురాలు మృతి”

వేంసూరు,సెప్టెంబర్18 (నేటి ప్రజావాణి) న్యూస్:వేంసూరు మండల పరిధిలోని లింగపాలెం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు రాయల రాజమ్మ(103) గురువారం మృతి చెందింది.రాజమ్మ కు నలుగురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు.గ్రామంలో ప్రజలు మాజీ ఉప సర్పంచ్ ఎర్రా రమేష్ లు ఆమె భౌతిక కాయాన్ని కడసారిగా చూసి ఘన నివాళులు అర్పించారు.



# కేజీబీవీ గురుకులం బియ్యం అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య**

గూడూరు నేటి ప్రజావాణిగూడూరు మండలంలోని కేజీవిపి బియ్యం సరఫరా ఘటనలకు కారకులైనటువంటి వర్కర్ సునీత వినోద మరియు ట్రాక్టర్ డ్రైవర్ వీరన్న లా పై చర్యలు తీసుకోవాలి బొల్లి సారయ్య తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు లింగాల కిరణ్ కుమార్ మండల అధ్యక్షుడుజరిగినటువంటి అత్యవసర సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య గారు మాట్లాడుతూ గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అనాథ నిరుపేద ఆదివాసి గిరిజన దళితుల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నటువంటి గత మూడు సంవత్సరాల నుండి కేజీవీపీ పాఠశాలలు స్పెషల్ ఆఫీసర్ గా వచ్చినటువంటి పిల్లలను మంచి విద్యా ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ జిల్లా రాష్ట్రస్థాయిలో పేరు ప్రాక్యతలు పోటీ పరీక్షలు సంసిద్ధత చేస్తూ పిల్లలకు బంగారు భవిష్యత్తునిస్తున్నటువంటి అవకాశాల కోసం పాటుపడుతున్నటువంటి స్పెషల్ ఆఫీసర్ కావాలని కొంతమంది ఆమెను ఇబ్బందులకు గురి చేస్తున్నారు స్పెషల్ ఆఫీసర్ వచ్చినప్పటి నుండి పాఠశాల సక్రమమైన మార్గంలో నడుస్తూ పిల్లలు ఇప్పుడిప్పుడే క్రమశిక్షణలో భావాలతో కలిగినటువంటి భావాలతో కలిగినటువంటి విద్యను అభ్యసిస్తున్న తరుణంలో బియ్యం తరలించిన అనే వంకతో ఆమె ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదు ఇంతకుముందు ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ గా పని చేసినటువంటి శ్రీ కన్య వసంత స్పెషల్ ఆఫీసర్లను కావాలని సస్పెండ్ చేయించిన ఘటనలు ఉన్నాయి అధికారులు వీటిని దృష్టిలో పెట్టుకొని నిజాయితీ కలిగినటువంటి స్పెషల్ ఆఫీసర్ ని ఇబ్బందులకు గురి చేయకుండా బియ్యాన్ని తరలించినటువంటి వర్కర్ వినోద సునీత



మరియు ట్రాలీడ్రైవర్ వెంకన్నలపై స్పెషల్ ఆఫీసర్ తెలియకుండా స్టోర్ రూమ్ లో వేస్తున్నట్టు నటించి మొత్తం బస్తాలు స్టోర్ రూమ్ లో అందులో వేసామని చెప్పి గుట్టు చప్పుడు కాకుండా దొంగ చాటుగా 5కింటాల బియాల బస్తాలను దొంగ చాటుగా ఇప్పల తండాలోనే వీరన్న ఇంట్లో దాచి పెట్టుకోవడం వెంకన్న వెనకాల ఉన్నటువంటి వర్కర్లను ట్రాలీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది కొంతమంది కావాలని స్కూలు డిస్టర్బ్ చేస్తున్నారని ఆ పాఠశాలలోనే పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెలుగుకోవాలని లేనిపోని ఆబండాలతో కావాలని బియ్యాన్ని పక్క దారి పట్టించి నిజాయితీపరులు అయినటువంటి ఎస్ఓపై కక్ష సాధింపులతో ఇలాంటి పని చేయడం సరైన పద్ధతి కాదని బియ్యం తరలించిన వ్యక్తులపై చట్టరిత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మల్లేష్ వెంకన్న సురేష్ సునీలు రాజేష్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి ఆర్టీసీడిఎంగా ఉటూకురి సునీత”

సత్తుపల్లి,ఆర్ సి,(నేటి ప్రజావాణి)న్యూస్: సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ గా ఉటుకూరు సునీత గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ డిపో నుండి ఈమె పదోన్నతిపై సత్తుపల్లి వచ్చారు.సునీత స్వస్థలం నల్లగొండ కాగా ఆ రీజియన్ లోని సూర్యాపేట,నార్కెట్ పల్లి, దేవరకొండ,నల్లగొండ డిపోలలో ఏమ్.ఎఫ్.గా పని చేశారు. ఈ సందర్భంగా ఊటుకూరుకు అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఏమ్.ఎఫ్. సాహితి,గ్రామీణ బస్సు మేనేజర్ కిన్నెర ఆనంద్,ఇతర ఉద్యోగులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన యు.రాజ్యలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం డిపోకు బదిలీ అయ్యారు.




# ప్లాన్ ప్రకారం ఓట్లు తొలగిస్తున్నారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: సెంట్రలైజ్డ్ సిస్టమ్ఏర్పాటు చేసి ప్లాన్ ప్రకారమే ఓట్లు తొలగిస్తున్నారని, కర్ణాటకలో ఓట్లు తొలగించేందుకు ఇతర రాష్ట్రాల ఫోన్ నెంటర్లు ఉపయోగించారని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగించారని రాహుల్ గాంధీ గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరోపించారు. ఓట్ల తొలగింపుపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని వివరించారు. ఉద్దేశపూర్వకంగానే లక్షల మంది ఓట్లు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో 6,800 ఓట్లు తొలగించారని, అధికారులకు తెలియకుండా ఓట్లు ఎలా పోతాయి? అని ప్రశ్నించారు.ఓట్లు తొలగించేందుకు కొందరు వ్యక్తులు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారని ఆరోపించారు. ఓట్లు తొలగించాలంటూ వారికి తెలియకుండానే దరఖాస్తు చేస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను కావాలనే తొలగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ బలంగా ఉన్న చోట్ల మిమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని చెప్పారు.

# ఏకపక్షానికి ముకుతాడు

వివాదాస్పదమైన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం %-% 2025లోని కొన్ని కీలక సెక్షన్లను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు సోమవారం నాడు వెలువరించిన మధ్యంతర తీర్పు ఏకపక్షంగా ముందుకెళుతున్న మోడీ సర్కారుకు గట్టి ముకుతాడు. ముస్లింల మేలు కోసమే ఈ చట్ట సవరణ చేపట్టామని గట్టిగా సమర్థించుకున్న ఎన్‌డిఎ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గత ఏప్రిల్‌లో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు వాటిని విచారణకు స్వీకరించి, కేంద్రం నుంచి వివరణ కోరినప్పుడు- ఆ పిటిషన్లకు విచారణార్హతే లేదని మోడీ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొంది. చట్టం అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ స్టే ఇవ్వరాదని, అది శాసనాధికారాల్లో కోర్టులు అనవసర జోక్యం చేసుకోవటమే అవుతుందని దూకుడుగా వాదించింది. కానీ, సుప్రీం ధర్మాసనం వాటిని తోసిపుచ్చింది. రెండు వైపులా సుదీర్ఘమైన వాదనలు విన్నది. వక్ఫ్ అధికారాల్లో మితిమీరిన జోక్యం చేసుకోవటానికి వీలున్న కొన్ని కీలకమైన అంశాలపై స్టే విధించింది. ప్రతిపక్ష పార్టీలూ, వక్ఫ్ పరిరక్షణ సంస్థలూ ఈ మధ్యంతర తీర్పును స్వాగతించగాబీ చట్టం మొత్తాన్ని నిలిపివేయకపోవడం ప్రభుత్వ విజయమేనని బిజెపి చెప్పుకొంది.అన్ని మతాల వలె ఇస్లాంలోనూ ధార్మిక అవసరాలకు ఉపయోగించటానికి ఆయా కాలాల్లో ప్రజలూ, పాలకులూ భూములను, ఇతర ఆస్తులను దానం (వక్ఫ్) ఇవ్వటం ఆనవాయితీగా ఉంది. ఈ విధంగా సమకూరిన ఆస్తులు ముస్లిం పెద్దలతో కూడిన వక్ఫ్ బోర్డు సంరక్షణలో ఉంటాయి. ఉద్దేశిత అవసరాలకు వాటిని వినియోగించే పూర్తి హక్కు, అధికారమూ ఆ బోర్డు కలిగి ఉంటుంది. లక్షలాది ఎకరాలు వక్ఫ్ బోర్డుల ఆధీనంలో ఉన్నాయని, ఇది చాలా అన్యాయమని బిజెపి, దాని పరివార సంఘాలూ చాలా ఏళ్లుగా దుష్ప్రచారం చేస్తున్నాయి. అందుకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేపట్టి, కొన్ని అభ్యంతరకరమైన నిబంధనలను చేర్చింది. ఈ చట్ట సవరణలు ఏకపక్షంగానూ, వివక్షతోనూ ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర సంస్థలూ తీవ్రంగా వ్యతిరేకించాయి. 1923 నుంచి అమల్లో ఉన్న వక్ఫ్ బోర్డు చట్టాలను, నిబంధనలను పరిగణనలోకి తీసుకొని మధ్యంతర తీర్పు ఇస్తున్నట్టు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆస్తిని దానం చేసే వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లామ్‌ని పాటించి ఉండాలనే నిబంధన మీద సుప్రీం స్టే విధించింది. ఇస్లాం అవలంబనను ఏ విధంగా గుర్తిస్తారో విధి విధానాలు రూపొందించేదాకా దాని అమలు నిలిపేయాలని పేర్కొంది. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతర సభ్యుల సంఖ్య కేంద్ర బోర్డుల్లో నాలుగు, రాష్ట్ర బోర్డుల్లో మూడు మించరాదని చెప్పి, ముస్లిం సభ్యులే మెజారిటీ ఉండాలని స్పష్టపరిచింది, బోర్డు ఛైర్మన్‌గా వీలైనంత మేర ముస్లింనే నియమిస్తే మంచిదని సూచించింది. వక్ఫ్ వివాదాల్లో సవరణ చట్టం జిల్లా కలెక్టరుకు దఖలు పర్చిన అధికారాలను ధర్మాసనం పూర్తిగా నిలిపివేసింది. ఏ కార్యనిర్వాహక అధికారీ తీర్పులు ఇవ్వజాలదని, అది అధికారాల విభజన చట్టానికి విరుద్ధమని నొక్కి వక్కాణించింది. తద్వారా, వక్ఫ్ భూముల వివాదాలు చాలాచోట్ల ప్రభుత్వంతోనే ముడిపడి ఉన్నందున, కలెక్టరుకు నిర్ణయాధికారాలు అప్పగిస్తే అది అన్యాయానికి తావిస్తుందన్న పిటిషనర్ల వాదనను బలం చేకూరింది. వక్ఫ్ భూములు లేదా ఇతర ఆస్తులు కొన్ని సందర్భాల్లో ఎలాంటి అధికార పత్రాలూ లేకుండానే బోర్డుకు దఖలు పడతాయి. అన్నింటినీ రిజిస్ట్రేషన్ పరిధిలోకి తీసుకురావాలన్న సవరణ చట్టం నిబంధనను ధర్మాసనం బలపర్చింది. వక్ఫ్ బై యూజ్ తొలగింపును సమర్థించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవారు, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మాసి%ఎ%ల ధర్మాసనం వెలువరించిన ఈ 128 పేజీల మధ్యంతర తీర్పు %శొ% కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని, పక్షపాత వైఖరిని వేలెత్తి చూపిందనటంలో సందేహం లేదు. గత ఏప్రిల్ రెండో తేదీన వాదోపవాదాల మధ్య అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో బిల్లును ఆమోదించటం, వెంటనే రాష్ట్రపతి గెజిట్ విడుదల చేసి, అమల్లోకి తేవటం, చట్టంపై ఊరూరా ప్రచారం చేయాలని పిలుపునివ్వటం ద్వారా రాజకీయ ఎజెండాగా దానికి బిజెపి ఎంతటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నదో అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర తీర్పు ప్రజాస్వామ్య వాదులకు, సెక్యులర్ శక్తులకు కొత్త బలాన్నిచ్చింది. తుది తీర్పు కూడా ఇదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆశిద్దాం.ా

# సోషలిజం ఆర్థిక మాంద్యాన్ని ఏ విధంగా నివారించగలుగుతుంది?

%భారతదేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కాలంలో పలువురు కార్యకర్తలు సోషలిజం వైపు ఆకర్షితులయారు. ఒకవైపున పెట్టుబడిదారీ ప్రపంచం యావత్తూ మహామాంద్యంలో పడి భారీ నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతూంటే, సోవియట్ యూనియన్ మాత్రం మహామాంద్యం ప్రభావం ఏమీ పడకుండా ముందుకు సాగింది. ఈ తేడా కొట్టొచ్చినట్టు కనిపించడంతో ఆ కార్యకర్తలు సోషలిజం వైపు ఆకర్షితులయ్యారు. అలా సోషలిజం వైపు వచ్చినవారిలో కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్ ఒకరు. ఆ సంగతి ఆయనే పేర్కొన్నారు. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలోనే అంతర్గతంగా ఉన్న ఏదో ఒక లక్షణం వలన అది ఆర్థిక మాంద్యాన్ని నివారించగలుగుతోందని వారు భావించారు. అదే విధంగా వ్యవస్థ మొత్తంగా అధికోత్పత్తి జరిగే పరిస్థితిని కూడా సోషలిజం నివారించగలుగుతోందని వారు గుర్తించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఈ రెండు వ్యవస్థలకూ తేడా ఎక్కడుంది?అందుబాటులో ఉన్న మొత్తం ఉత్పత్తి సాధనాలను అన్నింటినీ పూర్తి సామర్థ్యం మేరకు వినియోగించి గరిష్ట స్థాయి ఉత్పత్తి సాధించినప్పుడు అది ఆనాటి మార్కెట్‌లో ఉన్న డిమాండ్ కన్నా ఎక్కువగా ఉంటే అప్పుడు అధికోత్పత్తి సమస్య తలెత్తినట్టు పరిగణిస్తాం. అందుచేత ఈ పరిస్థితిని నివారించడానికి ఉత్పత్తి జరిగే చోట్ల అవసరం లేని ఉత్పత్తుల జాబితాలు చేరుతాయి. వాటి ఆధారంగా ఉత్పత్తులను పరిమితం చేస్తారు. మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉందో అంత మేరకే సరుకులు ఉత్పత్తి అయ్యేట్టు చూస్తారు.కార్మికులకు డబ్బు రూపంలో చెల్లించే జీతాలు, ధరలు రెండూ ఎప్పటికప్పుడు మార్చుకోదగ్గట్టు ఉంటే అధికోత్పత్తి సమస్య తలెత్తకుండా నివారించవచ్చునని బూర్జువా ఆర్థిక పండితులు అంటారు. వారి వాదన ఈ విధంగా ఉంటుంది: అధికోత్పత్తి జరిగి సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోయినప్పుడు ఉత్పత్తి తగ్గుతుంది. దాని వలన కార్మికులకు చెల్లించే వేతనాలు తగ్గుతాయి. అప్పుడు మార్కెట్‌లో ఉన్న సరుకుల ధరలు తగ్గి దాని వలన ప్రజల దగ్గర ఉండే నగదు విలువ పెరుగుతుంది. అప్పుడు వారు మరింత ఎక్కువగా కొనుగోలు చేస్తారు. దాని వలన మొత్తంగా చూసినప్పుడు డిమాండ్ పెరుగుతుంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగి పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి మళ్ళీ చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఆ ఉత్పత్తికి తగిన డిమాండ్ కూడా ఏర్పడుతుంది. ఐతే ఇది కొత్త రేట్లతో వేతనాలు పునర్ నిర్ణయించబడేందుకు, సరుకుల ధరలు కొత్తగా నిర్ణయించబడేందుకు దారితీస్తుంది. అందుచేత పూర్తి ఉత్పత్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగకపోవడానికి, ఉపాధి పూర్తి స్థాయిలో కల్పించబడకపోవడానికి కారణం కార్మికుల వేతనాలు, సరుకుల ధరలు ఎప్పటికప్పుడు మార్చుకునే విధంగా లేకపోవడమే కారణం అని వారంటారు. క్లుప్తంగా చెప్పాలంటే, మార్కెట్లను వాటివరకూ అవి నడుచుకునేట్టు వదిలిపెట్టకుండా నియంత్రించడం వల్లే అధికోత్పత్తి సమస్య వస్తుందని వారు వాదిస్తారు. ఇలా జరగడానికి కారణం కార్మిక సంఘాలు ఉనికిలో ఉండడ మేనని, ఆ సంఘాలు కార్మికుల వేతనాలను ఒక స్థాయి కన్నా తక్కువకు పడిపోకుండా అడ్డుపడతాయని, ఆ విధమైన జోక్యం కారణంగానే అధికోత్పత్తి ఒకవైపు, భారీ నిరుద్యోగం మరోవైపు తలెత్తుతాయని వారు అంటారు. అందు చేత అధికోత్పత్తి సమస్యను పరిష్కరించాలంటే ముందు కార్మికసంఘాలు లేకుండా చేయాలని, అప్పుడే మార్కెట్లు స్వేచ్ఛగా తమ పని తాము చేయ గలుగుతాయని వారు చెప్తారు. మార్గరెట్ థాచర్ తదితరులు చెప్పినది ఇదే.

# చార్లీ కిర్క్ హత్య- కొన్ని అంశాలు!

%అమెరికా జనాభా 35 కోట్లు, తుపాకులు 50 కోట్లు, పెద్ద వారి దగ్గర సగటున 1.93 ఉన్నట్లు అంచనా. వాటిలో ఒక దానికి మూడు పదుల వయస్సున్న ఒక విశ్లేషకుడు, విద్వేష మితవాద ప్రచారకుడు చార్లీ కిర్క్ బలయ్యాడు. రోజుకు అమెరికాలో సగటున 131 మంది తుపాకులకు సమిధలవుతున్నారు. అలాంటి స్వేచ్ఛా గడ్డ మీద గుండె మీద చేయి వేసుకొని రోడ్ల మీదకు రావాలంటే రాజకీయ నేతలు భయపడుతున్నారు. భిన్న భావజాలం కలిగినవారి చేతుల్లో బలయ్యే స్థితి అమెరికాలో ఉంది. కిర్క్ హత్యపై అమెరికా, భారత్‌తో సహా యావత్ ప్రపంచ మీడియా గుండెలు బాదుకొంటోంది. అతడిని రెండు పదుల వయస్సు దాటిన టేలర్ రాబిన్సన్ అనే యువకుడు సెప్టెంబరు పదవ తేదీన కాల్చి చంపాడు. 31 ఏళ్ల కిర్క్ తన మిత్రుడు అంటూ 79 ఏళ్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందనతో పెద్ద ప్రచారం, చర్చ జరుగుతున్నది. ఈ నెల 21 కిర్క్ అంత్యక్రియలకు డోనాల్డ్ ట్రంప్ హాజరు కానున్నాడు. దేశవ్యాపితంగా జాతీయ పతాకాన్ని అవనతం చేయాలని ఆదేశించాడు. ఇంత జరుగుతున్న తరువాత మితవాద శక్తులు, వాటికి మద్దతు ఇచ్చే మీడియా పెద్దలు ఆగుతారా? అందులోనూ మితవాద, కార్పొరేట్, పురోగామి భావాల వ్యతిరేక మీడియా ప్రపంచ వ్యాపితంగా రెచ్చిపోతున్న రోజులివి. కిర్క్ హత్యతో సంబరాలు చేసుకున్న విదేశీయుల వీసాలను రద్దు చేస్తామని ట్రంప్ బృందం హెచ్చరించింది. వామపక్ష తీవ్రవాదులే హత్యకు కారకులని, వారి అంతు చూస్తామని ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ బెదిరింపులకు దిగాడు. ముందుగా ఒక విషయాన్ని స్పష్టం చేయాలి. ఏ భావజాలానికి చెందిన వారినైనా వ్యక్తిగతంగా హత్యకావించటం సమర్థించకూడదు. అది భావదారిద్ర్యం, సరకులేని బాపతు చేసే పని. యావత్ ప్రపంచంలో మితవాదం మీద భావజాల పోరు ఈనాటిది కాదు. పురోగామి శక్తులు అన్ని విధాలుగా సన్నద్ధంగానే ఉన్నాయి. కిర్క్‌ను రాబిన్సన్ ఉద్రేకంతో చంపినట్లు కనిపిస్తున్నది.చార్లీ కిర్క్ పచ్చి మితవాది, మీడియా రంగంలోనే ఉన్నాడు. తీవ్రవాద భావాలతో ఉన్న వామపక్షవాదులు అద్భుతమైన చార్లీ కిర్క్ వంటి అమెరికన్లను నాజీలు, ఫాసిస్టులు, సామూహిక హత్యలు చేసేవారు, నేరగాళ్లుగా వర్ణిస్తున్నట్లు ట్రంప్ ఆరోపించాడు. అమెరికాలో ఏం జరుగుతోంది? ఎవరు ఎవరిని చంపుతున్నారు. యాంటీ డిఫమేషన్ లీగ్ అనే సంస్థ పదేళ్ల నాటి పరిణామాల గురించి 2022లో ఒక అధ్యయనం జరిపింది. మూడింట రెండు వంతులకు పైగా హత్యలు మితవాదులు చేసినవే అని తేలింది. మన దేశంలో మితవాద భావజాలాన్ని, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారిని జాతి వ్యతిరేకులు, తుకడే తుకడే గాంగ్, కుహనా లౌకికవాదులు, అర్బన్ నక్సల్స్ అంటూ ముద్ర వేసినట్లుగానే అమెరికాలో కూడా తీవ్రవాద వామపక్ష వాదులని, మరొకటిగా చిత్రించి వాళ్లను చంపినా ఫరవాలేదన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. చంపివేస్తున్నారు. న్యూయార్క్ మేయర్ పదవికి పోటీ చేస్తున్న డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమదానీ తాను కమ్యూనిస్టును కాదని పదే పదే చెప్పినా డోనాల్డ్ ట్రంప్ పక్కా కమ్యూనిస్టు అంటూ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. జోహ్రాన్ డెమోక్రటిక్ సోషలిస్టు





# కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు ధైర్యం ఉన్నవాళ్లే తీస్తారు

తిరువీర్, టీనా శ్రావ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను 7 పీఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అస్మితారెడ్డి బాసిని నిర్మిస్తున్నారు. నవంబర్ 7న సినిమా విడుదల కానున్న ఈ మూవీ టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ నిర్వహించిన కార్యక్రమంలో శేఖర్ కమ్ముల మాట్లాడుతూ "ఈ ఈవెంట్‌కు పిలిచినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అనిపించింది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించడానికి ధైర్యం, పాషన్ ఉండాలి. బ్యాక్‌డ్రాప్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది" అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ "మార్కెట్ లెక్కల గురించి ఆలోచించకుండా సందీప్, రంజిత్ ధైర్యంగా ముందుకొచ్చారు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ రిస్క్ చేస్తున్నప్పుడు మంచి కథను ప్రోత్సహించడానికి నేనేం చేయగలను ఆలోచించాను.. రెమ్యూనరేషన్ తీసుకోకుండా సినిమాలో భాగమయ్యాను. ఇది నా నమ్మకాన్ని నిలబెడితే భవిష్యత్తులో ఇలాంటి కొన్ని సినిమాలు చేస్తాను" అని చెప్పారు. 'టీజర్ శాంపిల్ మాత్రమే. రెండు గంటలు ప్రతి సీన్, డైలాగ్ బాంబ్‌లా పేలిపోతాయ'ని హీరోయిన్ టీనా శ్రావ్య తెలిపింది. డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ "మసూద' హిట్ట్ అయిన తర్వాత తీరువీర్‌కు చాలా మంది కథలు చెప్పారు. కానీ వారందరిని కాదని డెబ్యూ డైరెక్టర్ అయినా నన్ను నమ్మాడు. అది జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను" అని తెలిపారు. నిర్మాత సందీప్ మాట్లాడుతూ "అనుకున్న బడ్జెట్ కంటే ఐదింతలు పెరిగింది. కథపై నమ్మకంతో ఎక్కడా రాజీపడకుండా సినిమా చేశాం" అని తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను నవ్విస్తుంద'ని మరో నిర్మాత అశ్వితరెడ్డి చెప్పారు. నటులు రోహన్, నరేంద్ర రవి, ఎడిటర్ నరేశ్, మ్యూజిక్ డైరెక్టర్ సురేశ్ బొబ్బిలి, మిగతా చిత్రబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కణ్మని పాత్రకు నా మనసులో ప్రత్యేక స్థానముంటుంది

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజీ'. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా విశేషాలను కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ పాత్రికేయులతో పంచుకుంది. ఓజీతో దాదాపు రెండున్నరేళ్ల ప్రయాణం నాది. ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. పవన్ కళ్యాణ్ తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఓజీ సినిమాలో కణ్మని పాత్ర చేయడం మరింత అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో కణ్మని నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఈ పాత్రకి నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంటుంది. పవన్ కళ్యాణ్ తో పని చేయడం అనేది ప్రతిరోజూ అదృష్టమే. ఆయన నుంచి ఎన్నో నేర్చుకున్నాను. పవన్ కళ్యాణ్ జెంటిల్ మేన్. అందరినీ సమానంగా చూస్తారు. ఆన్ స్క్రీన్ లో మరియు ఆఫ్ స్క్రీన్ లో ఆయన రియల్ హీరో. మూవీ అనౌన్స్ మెంట్ అయిన తర్వాత డైరెక్టర్ నాకు ఈ కథ వినిపించారు. కథ నాకు చాలా నచ్చింది. వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. నేను పోషించిన కణ్మని పాత్ర చాలా నచ్చింది. పైగా, పవన్ కళ్యాణ్ సినిమా. సుజీత్ డైరెక్టర్, డీవీవీ ఎంటర్టైన్మెంట్ నిర్మాణం. ఇంతకంటే ఏం కావాలి ఈ సినిమా ఒప్పుకోవడానికి.



# వెండితెరపైకి నరేంద్ర మోదీ జీవితం

పలు రంగాల ప్రముఖుల జీవిత విశేషాలతో ఇప్పటికే ఎన్నో చిత్రాలు రూపొందాయి. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ కూడా తెరకెక్కించనున్నారు. 'మా వందే' టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. దర్శకుడు క్రాంతికుమార్ సీహెచ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బుధవారం మోదీ పుట్టినరోజు సంద ర్భంగా మేకర్స్ ఈ సినిమాను ప్రకటించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వీర్‌రెడ్డి ఎం మాట్లాడుతూ.. "అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో రూపొందే ఈ చిత్రాన్ని పాన్‌ఇండియా భాషలతోపాటు ఇంగ్లీష్‌లోనూ నిర్మిస్తున్నాం. ప్రపంచనాయకుడిగా మోదీ ఎదగడం వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి ఉన్న అనుబంధం ఈ చిత్రంలో భావోద్వేగాలను పంచనుంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశం ఈ కథలో కీలకాంశం" అని తెలిపారు.

# ఓజీ టికెట్ ధరల పెంపు



పవన్‌కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్, అర్జున్ దాస్, ప్రకాశ్‌రాజ్, శ్రియారెడ్డి ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, మరోవైపు మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. తాజాగా సెన్సార్ కూడా పూర్తి చేసుకున్న ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టు సమాచారం. ఇప్పటికే విడుదవలైన గ్లింప్స్, పాటలతోనే సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. అభిమానులైతే ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరలు భారీగా పెంచారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేశారు. ఈ మూవీ బెనిఫిట్ షోను 24న అర్ధరాత్రి ఒంటిగంటకు రూ.1000 టికెట్ రేట్‌తో అనుమతి ఇచ్చారు. మొదటి రోజు ఐదు షోలకు అనుమతి కూడా లభించింది.

# బ్యాండ్ మేళంతో వస్తున్న కోర్ట్ జంట



'కోర్ట్' చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. మరోసారి ఈ ఇద్దరూ ఓ అందమైన ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. ఈ కాంబోను బ్లాక్‌బస్టర్ రచయిత కోన వెంకట్ తెరపైకి తీసుకువస్తున్నారు. ఈ చిత్రాన్ని కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మిస్తుండగా.. శివరాజు ప్రణవ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యాంగో మాస్ మీడియా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని సంగీతం, ప్రేమ, భావోద్వేగాలు, మనోహరమైన కథతో సతీశ్ జవ్వాజీ తెరకెక్కిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్టును మేకర్స్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు టైటిల్ గ్లింప్స్ విడుద చేశారు. ఈ చిత్రానికి 'బ్యాండ్ మేళం' అని టైటిల్‌ను పెట్టారు. 'ఎవ్రీ బీట్ హ్యాజ్  యాన్ ఎమోషన్' అనేది ఉప శీర్షిక. ఫస్ట్ బీట్ పేరుతో రిలీజ్ చేసిన ఈ టైటిల్ గ్లింప్స్.. తెలంగాణ యాసలో విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఓ జానపద గీతంతో ప్రారంభమైంది. నాయకానాయికలు యాదగిరి, రాజమ్మ మధ్య తెలంగాణ యాసలో జరిగే సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. సీనియర్ నటుడు సాయికుమార్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్‌బీ గీత సాహిత్యం: చంద్రబోస్‌బీ డీవోపీ: సతీశ్ ముత్యాలబీ ఆర్ట్: శ్రీనివాస్ నార్నిబీ స్క్రీన్ ప్లే, ఎడిటింగ్: శివ ముప్పరాజుబీ నిర్మాతలు: కావ్య, శ్రావ్యబీ రచన, దర్శకత్వం: సతీశ్ జవ్వాజీ.